ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -37 పేజీలు - 08 వెల - 06/- సోమవారం 19 మే 2025


# అగ్రగామిగా అమరావతి

## అమరావతి నిర్మించే అదృష్టం దక్కింది

ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే పుట్టాలని కోరుకుంటా: సీఎం చంద్రబాబు

తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవంహాజరైన సీఎం చంద్రబాబు

కంఠంనేని రవిశంకర్ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శమని వెల్లడి

400 ఛానళ్లతో తిరుగులేని శక్తిగా తెలుగు వన్ ఎదిగిందని కితాబు





హైదరాబాధ్ **మే 18 (రిపబ్లిక్ న్యూస్)** ఎకానమీ సృష్టికి చిరునామాగా తెలుగుజాతి ఉంటుందని, నాలెడ్జ్ ఎకానమీ, ఆంట్రప్రెన్యూర్‌లో తెలుగుప్రజలు ముందుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. ఎన్ని జన్మలైనా తాను తెలుగుజాతిలోనే పుట్టి సేవ చేయాలని కోరుకుంటున్నాని అన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం నాడు కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు.

మిగతా 2లో

# గురితప్పింది

## పీఎసఎల్వీ-సీ61 మూడో దశలో
## సాంకేతిక సమస్య.. రాకెట్ కూల్చివేత



సూళ్లూరుపేట, **మే 18 (రిపబ్లిక్ న్యూస్)** ఇస్రోకు తిరుగులేని విజయాలు అందించిన పీఎసఎల్వీలో చిన్న అపశ్రుతి చోటుచేసుకుంది. సాంకేతిక సమస్యతో ఇస్రో బాణం గురితప్పింది. శ్రీహరికోట నుంచి 101వ అంతరిక్ష ప్రయోగంగా ఇస్రో చేపట్టిన పీఎసఎల్వీ-సీ61 ప్రయోగం విఫలమైంది. సరిహద్దులపై నిఘా కోసం రూపొందించిన ఈవోఎస్-09 (రీశాట్-1బీ) ఉపగ్రహాన్ని తీసుకుని భారీ అంచనాలతో నింగిలోకి ఎగిరిన పీఎసఎల్వీ-సీ61 సాంకేతిక సమస్య కారణంగా లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. నింగిలోకి దూసుకెళ్లిన కాసేపటికే మూడో దశలో సాంకేతిక సమస్య తలెత్తడంతో రాకెట్ ప్రయాణ గమన దిశ మారింది. మిగతాది 2లో...



# భారత సైన్యానికి కీలక అధికారాలు

### సుమారు రూ.40,000 కోట్ల బడ్జెట్‌కు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం

పాకిస్థాన్ తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000 కోట్ల పరిమితితో అత్యవసర ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ - ఈపీ) అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు.

మిగతాది 2లో...

# కారు డోర్లు లాకై..

## నలుగురు చిన్నారులు దుర్మరణం

ఆడుకునేందుకు కారెక్కిన చిన్నారులు

డోర్లు ఆటోలాక్ అవడంతో ఊపిరాడక మృతి

విజయనగరం జిల్లా ద్వారపూడిలో విషాదం

అందరూ ఎనిమిదేళ్లలోపు వయసున్న పిల్లలే



విజయనగరం, **మే 18 (రిపబ్లిక్ న్యూస్)** వారంతా అభంశుభం తెలియని చిన్నారులు. ఓ శుభకార్యంలో కలుసుకున్నారు. ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ సరదా సమయంలో సమీపంలోని ఓ కారెక్కారు. అందులో ఆడుకునేందుకు ప్రయత్నించారు. కానీ.. అదే వారికి 'చివరి ఆట' అవుతుందని ఊహించలేకపోయారు. ఆకస్మికంగా కారు డోర్లు లాక్ కావడంతో ఊపిరాడక ఆ చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. విజయనగరం సమీపంలోని ద్వారపూడి గ్రామంలో ఆదివారం జరిగిన ఈ విషాద ఘటనలో నలుగురు చిన్నారులు తుదిశ్వాస విడిచారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మిగతాది 2లో...

# తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను

క్షీణించిన శాంతిభద్రతలకు ఈ ఘటనే నిదర్శనమన్న జగన్

రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన

పోలీసులపై అధికార పార్టీ నేతల తీవ్ర ఒత్తిడి: జగన్ ఆరోపణ



2లో

### జూన్ 1 నుంచి ఏపీలో చౌక ధరల దుకాణాల

# ద్వారానే రేషన్ పంపిణీ ..

### రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నామన్న మంత్రి నాదెండ్ల మనోహర్

ఆంధ్రప్రదేశ్‌లో జూన్ 1వ తేదీ నుంచి చౌక ధరల దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు పంపిణీ చేస్తారని, ఎండీయూ వాహన వ్యవస్థను రద్దు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పలు ప్రాంతాల్లో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు సైతం సమావేశాలు నిర్వహించి రేషన్ షాపుల ద్వారానే ఇకపై రేషన్ పంపిణీ జరుగుతుందని, డీలర్లు సక్రమంగా కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయాలని సూచనలు చేస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లుగా కూడా ప్రచారం జరుగుతోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఎండీయు వాహనాల వ్యవస్థను తొలగిస్తారని కూడా ప్రచారం జరిగింది. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం ఇంటింటికి రేషన్ పేరుతో ఏర్పాటు చేసినా ఆ వాహనాలు వీధి రేషన్‌గా మారిందని విమర్శించారు. ఎండీయూ వాహనాల వల్ల ప్రజలకు మేలు జరగకపోగా, ప్రభుత్వానికి అదనపు భారం అవుతోందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఊపిరి తీసిన అగ్నికీలలు





## గుల్జార్‌హౌస్ దుర్ఘటనలో 17 మంది దుర్మరణం

### పాతబస్తీలో పెను విషాదం..

ఇరుకైన మార్గంతో..పెరిగిన ప్రాణనష్టం

గోడలు పగలగొట్టి..సహాయక చర్యలు

షార్ట్ సర్క్యూట్‌తో మంటల వ్యాప్తి

పేలిన ఏసీ కంప్రెషర్, సిలిండర్

డెకోలం రూఫింగే ప్రమాద తీవ్రతకు కారణం

చార్మినార్/సైదాబాద్**మే 18 (రిపబ్లిక్ న్యూస్)** పాతబస్తీలోని గుల్జార్‌హౌస్ వద్ద ఆదివారం పెను విషాదం చోటుచేసుకుంది. స్థానిక శ్రీకృష్ణ పెరల్స్ దుకాణ భవనంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించి.. 17 మంది మృత్యువాతపడ్డారు. ఏసీ కంప్రెషర్ పేలి.. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించాయి. సిలిండర్ కూడా పేలిపోవడంతో ప్రమాద తీవ్ర మరింత పెరిగింది. ఇరుకైన మార్గం ఉండటంతో.. పలువురు ప్రమాదం జరిగినప్పుడు తప్పించుకునే అవకాశం లేక



ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. శ్రీకృష్ణ పెరల్స్ దుకాణం నడుపుతున్న భవనం బయట నుంచి చూస్తే పూర్తిగా ఇరుకైనదిగా కనిపిస్తుంది. లోపలికి వెళ్లే క్రమంలో పై అంతస్తులకు వెళ్లాలంటే ఒక ఫీట్ కూడా ఉండని మెట్ల మార్గం నుంచి ఒక్కొక్కరుగా లోపలికి వెళ్లాలి. సమూహంగా లోపలికి పోవడానికి అవకాశమే లేదు. అయినా రెస్క్యూ బృందాలు పక్క భవనాల నుంచి నిచ్చెన వేసుకుని పైనుంచి గేట్లను పగులగొట్టి లోపలికి పోయాయి. పైన కూడా లోపలికి దిగడానికి ఒక్క మనిషి మాత్రమే వెళ్లే మార్గం ఉండడంతో గోడలను కూలగొట్టారు.

మిగతా 2లో

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
సోమవారం 19 మే 2025

# కారు డోర్లు లాకై.. నలుగురు చిన్నారులు దుర్మరణం





**(మొదటి పేజీ తరువాయి)**
ద్వారపూడి గ్రామానికి చెందిన జోగ పరమేశ్ తన కారును రోడ్డుపై పార్కింగ్ చేసి ఇంటికి వెళ్లాడు. అక్కడికి సమీపంలోని ఓ ఇంట్లో శుభకార్యం జరుగుతోంది. దీనికి వచ్చిన నలుగురు చిన్నారులు కంది మనస్వి(7) మంగి ఉదయ్(8), బూర్లి జస్విత(7), బూర్లి చారుమతి(5) ఆడుకునేందుకు కారులోకి వెళ్లారు. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో వీరు కారులోకి వెళ్లడాన్ని గమనించలేదు. కొద్దిసేపటికి ఆటోమేటిక్‌గా డోర్లు లాక్ అయ్యాయి. ఆటలో మునిగిపోయిన చిన్నారులు ఈ విషయాన్ని గుర్తించలేకపోయారు. అయితే.. డోర్లు లాక్ కావడంతో వారికి ఊపిరి సలపడం కష్టమైంది. తర్వాత కొద్దిసేపటికే ఊపిరాడక నలుగురూ కారులోనే మృతి చెందారు. ఇదిలావుంటే, చాలా సేపటి తర్వాత.. శుభకార్యానికి తీసుకువచ్చిన తమ చిన్నారులు కనిపించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఆందోళనతో పక్కనే ఉన్న నుయ్యి, రైలు ట్రాక్, సమీపంలోని పొలాలు, తోటల్లో వెతికారు. అయినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభ్యం కాలేదు. అంతలోనే తేలికపాటి వర్షం కురిసింది. చిన్నారుల కుటుంబ సభ్యులు వానలో తడుస్తూనే.. తమ బిడ్డల కోసం వెతుకుతూ కారు వైపుగా వచ్చారు. వర్షం నీటికి కారు అద్దాలు శుభ్రమై లోపలున్న చిన్నారులు అచేతన స్థితిలో కంట పడ్డారు. వెంటనే కారు అద్దాలు పగులగొట్టి వారిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతి చెందిన చిన్నారుల్లో బూర్లి జస్విత(7) బూర్లి చారుమతి(5) అక్కాచెల్లెళ్లు. మరో బాలిక కంది మనస్వి(7) సురేశ్, అరుణ దంపతులకు ఏకైక కుమార్తె. దీంతో ఆ కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి. ఆడుకునేందుకు వెళ్లిన తమ బిడ్డలు విగజీవులుగా మారడం చూసి ఆ తల్లిదండ్రులు గుండెలవిలసేలా రోదించారు. కాగా, విషయం తెలుసుకున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయడు, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేడ్కర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అదితి గజపతిరాజు గ్రామానికి వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులను ఓదార్చారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించారు.

**చిన్నారుల మృతిపై చంద్రబాబు దిగ్భ్రాంతి**
విజయనగరం, చిత్తూరు జిల్లాల్లో ఆదివారం జరిగిన వేర్వేరు ఘటనల్లో పట్టుమని పదేళ్లు కూడా నిండని ఏడుగురు పిల్లలు ప్రాణాలు కోల్పోవడంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలు తనను తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా కుప్పం మండలం దేవరాజపురంలో ఒకే కుటుంబానికి చెందిన పిల్లలు గౌతమీ, శాలినీ, అశ్విన్ నీటి కుంటలో దిగి ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బిడ్డల మృతితో తీవ్ర శోకంలో ఉన్న వారి తల్లిదండ్రులకు సీఎం సానుభూతి తెలిపారు. అలాగే, విజయనగరం జిల్లా ద్వారపూడిలో కారు డోర్లు లాక్ పడిన ఘటనలో నలుగురు చిన్నారులు చనిపోవడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. కారులో చిక్కుకుని, ఊపిరి అందక ఉదయ్, జాశ్రిత, చారులత, మణీశ్వరి ప్రాణాలు కోల్పోవడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.



## ప్రభుత్వ యంత్రాంగా నిర్లక్ష్యం వల్ల
# మూడు పసి ప్రాణాలు బలి




**కుప్పం 18 మే ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఈరోజు మధ్యాహ్నం 3గంల ప్రాంతంలో, చిత్తూర్ జిల్లా,కుప్పం మండలం, దేవరాజపురం పంచాయతీ లోని , ఓకె దళిత కుటుంబానికి చెందిన ముగ్గురు పసి పిల్లలు నీటి కుంటలో పడి, ద ం ర ద ృ ష్ట వ శా త్తు మరణించడమైనది. వారిలో తిరుపతి, వరలక్ష్మిల, అమ్మాయి. 'గౌతమి (7సం):,రాజ,సుమతి ల అమ్మాయి'సాలిని (6సం)'మరియు శరవణ,యశోదల అబ్బాయి' అశ్విన్ ( 7సం)', వున్నారు. ఈ విషమై %వీ=ా%గారికి సమాచారం ఇస్తు స్థానిక నాయకులు ఇది పూర్తి ప్రభుత్వ యంత్రాంగా నిర్లక్ష్యం వల్ల జరిగిన దుర్ఘటనలు అనీ, ఇలాంటివి జరగకుండా ఉండకున్నాడా వర్షం వల్ల ఏర్పడే నీటి కుంటలని పూడ్చుకుండా ప్రభుత్వ యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహించడం వల్లనే అనీ విన్నవించుకొన్నారు "

# తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను

**క్షీణించిన శాంతిభద్రతలకు ఈ ఘటనే నిదర్శనమన్న జగన్**

**మే 18 (రిపబ్లిక్ న్యూస్)**
"తిరుపతిలో ఇంజినీరింగ్ దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలకు, దళితులపై తీవ్రమవుతున్న దాడులకు ఈ ఘటన ఒక ఉదాహరణ. దళితులు, తమ గొంతు గట్టిగా వినిపించలేని వర్గాల వారికి ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. చంద్రబాబు, అధికారపార్టీ నాయకుల డైరెక్షన్‌లో కక్ష సాధింపు చర్యల్లో మునిగితేలుతున్న పోలీసు యంత్రాంగం పౌరులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించడంవల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.
ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయి. పోలీస్‌స్టేషన్లకు వెళితే న్యాయం జరుగుతుందన్న నమ్మకం పోవడమేకాదు, ఫిర్యాదుదారులమీదే ఎదురు కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. జేమ్స్‌పై దాడి ఘటనలో పోలీసు యంత్రాంగం వైఫల్యమే కాదు, రాజకీయ జోక్యంతో కనీసం ఫిర్యాదునుకూడా స్వీకరించలేని పరిస్థితి. తిరుపతి ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

# గురితప్పింది

**(మొదటి పేజీ తరువాయి)**
సాంకేతిక సమస్యను గుర్తించిన ఇస్రో శాస్త్రవేత్తలు రాకెట్ దిశను మార్చి నిర్దేశిత మార్గంలోకి తీసుకొచ్చేలా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో ఈ మిషన్‌ను అర్ధంతరంగా ముగించాల్సి వచ్చింది. ప్రామాణిక భద్రత ప్రొటోకాల్‌ను అనుసరించి సాంకేతిక సమస్యను గుర్తించిన తర్వాత రాకెట్‌లోని నాలుగో దశ, పేలోడ్ (ఈవోఎస-09)లను పేల్చివేశారు.
అనంతరం మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచి ఇస్రో చైర్మన్ నారాయణన్ దీనిపై ప్రకటన చేశారు. పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ ద్వారా ఈవోఎస్-09 ఉపగ్రహాన్ని 524 కిలోమీటర్ల దూరంలోని సూర్య-సమకాలీన కక్ష్యలోకి చేర్చాలని ఇస్రో భావించింది. దీనిలో అమర్చిన సీ-బ్యాండ్ సింథటిక్ ఎపర్చర్ రాడార్ సాయంతో అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ హై రిజల్యూషన్‌తో కూడిన చిత్రాలను తీయవచ్చు.
**పీఎస్ఎల్వీకి మూడో పరాజయం** : అంతకుముందు శనివారం ఉదయం 7:59 గంటలకు ప్రారంభమైన 22 గంటల కౌంట్‌డౌన్ పూర్తవగానే ఆదివారం ఉదయం 5:59 నమిషాలకు షార్‌లోని ప్రథమ ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్వీ-సీ61 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి పయనమైంది. 8 నిమిషాలకు తన రెండు దశలను సునాయసనంగా పూర్తి చేసుకొంది. మూడో దశలోకి ప్రవేశించగానే సాంకేతిక సమస్య తలెత్తింది. ఘన హైడ్రాక్సిల్-టెర్మినేటెడ్ పాలిబ్యూటాడిన్ (హెచ్‌టీపీబీ) మోటారుతో నడిచే మూడో దశ (పీఎస్3) సరిగ్గా పనిచేయలేదు. దీంతో రాకెట్ గతి తప్పింది. పీఎస్3 దశకు సంబంధించిన డేటా, తయారీ రికార్డులను పరిశీలించేందుకు ఇస్రో ఒక వైఫల్య విశ్లేషణ కమిటీని ఏర్పాటు చేసింది. పీఎస్ఎల్వీ శ్రేణిలో ఇస్రో ఇప్పటివరకూ 63 ప్రయోగాలు చేపట్టగా.. ఇది మూడో వైఫల్యమేనని, 2017 తర్వాత పీఎస్ఎల్వీ రాకెట్ విఫలమవడం ఇదే తొలిసారని ఇస్రో చైర్మన్ నారాయణన్ తెలిపారు.

# భారత సైన్యానికి కీలక అధికారాలు

**త్రివిధ దళాలకు అత్యవసర ఆయుధ కొనుగోలు అధికారాల మంజూరు**

**సుమారు రూ.40,000 కోట్ల బడ్జెట్‌కు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం**

**(మొదటి పేజీ తరువాయి)**
పాకిస్థాన్ తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000 కోట్ల పరిమితితో అత్యవసర ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ - ఈపీ) అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ తాజా నిర్ణయం (ఈపీ-6) ద్వారా ఆర్మీ, వైమానిక దళం (ఐఏఎఫ్), నౌకాదళం తమ ఆయుధ నిల్వలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఖాళీ అయిన వాటిని తిరిగి భర్తీ చేసుకోనున్నాయి. గతంలో తూర్పు లఢఖ్‌లో చైనాతో సైనిక ఘర్షణల సమయంలో తొలి నాలుగు దఫాలుగా, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ఐదో దఫా అత్యవసర కొనుగోలు అధికారాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆరో విడత అధికారాల కింద, సాయుధ దళాలు సాధారణంగా అనుసరించే సుదీర్ఘమైన సేకరణ ప్రక్రియలకు బదులుగా, వేగవంతమైన పద్ధతిలో ఒక్కొక్కటి రూ.300 కోట్ల విలువైన బహుళ ఒప్పందాలను ఖరారు చేసుకోవచ్చు. ఈ కొనుగోళ్లను మూలధన, రెవెన్యూ పద్దుల కింద చేపట్టే వెసులుబాటు కల్పించారు. "ఒప్పందాలను 40 రోజుల్లోగా ఖరారు చేయాల్సి ఉంటుంది, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి కావాలి. ఈ అధికారాలను త్రివిధ దళాల వైస్ చీఫ్‌లు వినియోగిస్తారు" అని ఓ అధికారి తెలిపారు.

# ఊపిరి తీసిన అగ్ని కీలలు





**(మొదటి పేజీ తరువాయి)**
పూర్తిగా ఇరుకైన ఇల్లు.. బయటకు చూడడానికి ఒకలాగా.. లోపల మాత్రం మరొకలాగా కనిపించే ఆ భవంతిలో ఏ చిన్న ప్రమాదం జరిగినా బయటకు రావడానికి అవకాశమే లేదు. చార్మినార్ సమీపంలోని గుల్జర్ హౌస్ ప్రాంతంలో గోవింద్ మోడీ, సునీల్ మోడీ, పంకజ్ మోడీ లు శ్రీకృష్ణ పెరల్స్ పేరుతో ఆభరణాల వ్యాపారం నిర్వహిస్తున్నారు. వ్యాపార సముదాయంపై నివాసం ఏర్పాటు చేసుకుని కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో విద్యుదాఘాతంతో అగ్నిప్రమాదం సంభవించింది. చిన్నగా మొదలైన మంటలు చూస్తుండగానే పెద్ద అగ్నికీలలుగా మారి పై అంతస్తు వరకు జ్వాలలు ఎగిసిపడ్డాయి. రెండో అంతస్తులోని నలుగురు యువకులు మంటల తీవ్రతను గుర్తించి ప్రాణాలు కాపాడుకోవడానికి వెంటనే అప్రమత్తమై కిందికి దూకేశారు. మొత్తం 21 మంది ఉన్న భవంతిలో 17 మంది ప్రాణాలు కోల్పోగా, నలుగురు మాత్రమే ప్రమాదం నుంచి బయటపడ్డారు.
లోపలికి వెళ్లేందుకు..ఇరుకైన మార్గమే 17 మంది ప్రాణాలు బలిగొందని అగ్ని మాపక అధికారులు చెప్పారు. మొదట సదరు భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మంటలు మొదలయ్యాయి. ఏసీ కంప్రెషర్ పేలడంతో షార్ట్ సర్క్యూట్ జరిగింది. అంతేకాకుండా భవనంలో చెలరేగిన మంటలు వేగంగా వ్యాప్తి చెందడానికి సీలింగ్ పై భాగంలో డెకోలం రూఫింగే ప్రధాన కారణమని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పెద్ద ఎత్తున చెలరేగిన మంటలు షాపులోని, ఇంట్లోని ఉపకరణాలను దహించి వేయడంతో పెద్ద ఎత్తున పొగ వచ్చి మంటలలో చిక్కుకున్న వారు ఉక్కిరిబిక్కిరయ్యారు.
నిద్రపోతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ఎవరికి వారు బయటకు రాలేక, లోపల ఉండలేక నరకయాతన పడ్డారని మృతుల బంధువులు అధికారులకు చెప్పారు. మరోవైపు భవంతి కింద ఫ్లోర్‌లో మెయిన్ వద్ద తరచూ షార్ట్ సర్క్యూట్ ఏర్పడుతున్నట్లు తాము సమాచారమిచ్చినా యజమాని కానీ, విద్యుత్ సిబ్బంది కానీ పట్టించుకోలేదని కార్మికులు చెప్పారు. షార్ట్ సర్క్యూట్ విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు తెలిపారు. ఫస్ట్ ఫ్లోర్‌లో నిర్విరామంగా నడిచిన ఏసీ కంప్రెషర్ వద్ద అధికంగా వేడి ఉత్పత్తై అగ్నిప్రమాద తీవ్రత పెంచడానికి కారణమైందని అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ఇంట్లో ఉన్న సిలిండర్ సైతం అగ్నికీలలకు పేలిపోయి ప్రమాద తీవ్రతను మరింత పెంచింది.

**ఆహుతైన రెండో అంతస్తు**
అగ్నిమాపక సిబ్బందికి లోనికి వెళ్లడానికి బాధితులను రక్షించడానికి సరైన మార్గం లేకపోవడంతో కీలకమైన సమయం వృథాగా మారిపోయింది. రెండో అంతస్తు నుంచి గోడను తొలగించి అగ్నిమాపక సిబ్బంది ఇంట్లోకి ప్రవేశించారు. అప్పటికే రెండో అంతస్తు పూర్తిగా అగ్నికి ఆహుతి కాగా మొదటి అంతస్తులో మంటలు ఇంకా చెలరేగుతూనే ఉన్నాయి. కుటుంబ సభ్యులు మొత్తం అపస్మారక స్థితికి చేరుకున్న విషయాన్ని గుర్తించిన అగ్నిమాపక సిబ్బంది.. వెంటనే వారిని రక్షించడానికి భుజాలపై మోస్తూ కిందికి తరలించారు. అక్కడి నుంచి ఆసుపత్రికి తరలించడానికి వివిధ విభాగాల అధికారులు ఏర్పాట్లను కొనసాగించారు.

**ఆస్పత్రికి తరలించినా..**
గుల్జార్‌హౌస్ అగ్ని ప్రమాదంలో గాయపడిన ఐదుగురు హైదర్‌గూడలోని అపోలో చికిత్స పొందుతూ చనిపోయారు. అలాగే ప్రమాదంలో గాయపడిన ఎనిమిది మందిని మలక్‌పేటలోని యశోద వైద్యశాలకు తీసుకురాగా, వారు అప్పటికే చనిపోయారు. మరో ఇద్దరు చిన్నారులను కంచన్‌బాగ్ డీఆర్‌డీవో అపోలోకు తీసుకురాగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు.

# అగ్రగామిగా అమరావతి



**(మొదటి పేజీ తరువాయి)**
"తెలుగువన్ డిజిటల్ మీడియా ప్రయాణం 2000 సంవత్సరంలో ప్రారంభమై నేడు 400 ఛానల్స్‌తో ప్రతి దేశంలో ఉంది. రవిశంకర్ మంచి కృషి, పట్టుదలతో ఉన్నారు. నేను విజన్ రూపొందిస్తే దానికి సమానంగా ఆయన కూడా ఛానల్ అభివృద్ధిలో విజన్ రూపొందించుకుని ముందుకెళ్తున్నారు. ఒకప్పుడు ఆకాశవాణి తప్ప ఏమీ ఉండేవి కాదు. తర్వాత వార్తా పత్రికలు వచ్చాయి. తర్వాత సమాజంలోకి ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది. 2003లో అలిపిరిలో నాపై మావోయిస్టులు దాడి చేశారు. అప్పుడు ఒక్క జెమినీ మాత్రమే ఉంది... కానీ ఇప్పుడు అనేకం ఉన్నాయి. రవిశంకర్ లాంటి వ్యక్తులు అనేక ఛానల్స్ తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇంట్లోనే కూర్చుని ఛానల్ పెట్టుకునే ఆదాయాన్ని కూడా పొందే అవకాశం వచ్చింది. న్యూస్ పేపర్‌కు సర్క్యులేషన్, శాటిలైట్ ఛానల్‌కు టీఆర్పీ, యూట్యూబ్ ఛానల్‌కు వ్యూస్, సబ్‌స్క్రైబ్స్ ఉంటాయి. తెలుగు వన్ ఛానల్ ఇప్పటి వరకు 55 బిలియన్ వ్యూస్, 120 మిలియన్ల సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. 16 లక్షల వీడియోలను, 15 వందలకు పైగా సినిమాలు ఉన్నాయి. తిరుగులేని శక్తిగా తెలుగువన్ తయారైంది.

**అగ్రభాగాన తెలుగువారే ఉంటారు**
1995-96లో తెలుగు ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మాత్రమే ఉండేవి. మన తెలుగువారి భవిష్యత్ మారే పరిస్థితి రావాలంటే ఐటీని అందిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాను. ఐటీని ప్రమోట్ చేయాలనే హైటెక్ సిటీ నిర్మించా. మన వారికి పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాం. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా ఇండియన్స్ ఉంటారు, అందులో అగ్రభాగాన తెలుగువారు ఉన్నారు. హైటెక్ సిటీ నిర్మిస్తుంటే అందరూ నవ్వారు..కానీ తర్వాత దాని ఫలాలు అందుతున్నాయి. ప్రస్తుత సమయంలో కష్టపడాల్సిన అవసరం లేదు...స్మార్ట్‌గా చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో హిస్టారికల్ సమాచారం ఉంది. ఏ రంగం తీసుకున్నా ఇప్పుడు ఏఐ వచ్చింది. రియల్ టైంలో డేటా సేకరించే అవకాశం వచ్చింది. నాడు హైటెక్ సిటీ, ఐటీ గురించి మాట్లాడాను...ఇప్పుడు ఏఐతో క్వాంటమ్ వ్యాలీ అని చెప్తున్నాను. 2047 నాటికి ప్రపంచలో ఇండియన్స్ ముందుంటే అందులో తెలుగువారు అగ్రభాగాన ఉండాలనేది నా నా ఆశయం..ఇది సాధ్యమవుతుంది. భారతీయులతో పోటీ పడేవారు ప్రపంచంలో ఎక్కడా లేరు.

**అమరావతి నిర్మించే అదృష్టం దక్కింది**
క్రియేట్ ఎకానమీలో రెండు సిటీలు రూపొందిస్తున్నారు..ఒకటి ముంబై, రెండోది అమరావతి. అమరావతి క్రియేట్ ఎకానమీకి చిరునామాగా ఉంటుంది. అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ అవతరించింది. 1995 నుంచి 2000 వరకు బ్లూ ప్రింట్ రెడీ చేసి ఔటర్ రింగ్ రోడ్, ఎయిర్ పోర్టు, జీనోమ్ వ్యాలీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేశాం. మీ అందరి ఆశీర్వాదాలతో నాకు మరో అవకాశం దక్కింది. హైదరాబాద్‌ను అప్పట్లో అభివృద్ధి చేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు మరోనగరం అమరావతిని తెలుగుజాతికి అందించే అదృష్టం దక్కింది. భవిష్యత్తులో అమరావతి, హైదరాబాద్ మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాయి.
ఏది చేయాలన్నా విశ్వసనీయత అవసంరం. ఎన్జీవో, మీడియాకు విర్వసనీయత ఉండాలి. స్వాతంత్ర్యోద్యమ సమయంలో పత్రికలు, జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. కానీ ఇప్పుడు పోటీ ప్రపంచంలో విలువలు పడిపోతున్నాయి. సోషల్ మీడియాతో ఎంత లాభం ఉందో..అంతనష్టం ఉంది. సోషల్ మీడియాను వేదికగా తీసుకని వ్యక్తిత్వ హననం, తప్పుడు సమాచారానికి పాల్పడుతున్నారు. దీనిపై నియంత్రణ అవసరం. ఇళ్లలో ఉండే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే సమాజానికి హాని కలుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిష్పక్షపాత మీడియాను ప్రోత్సహించే అంశంపై ఆలోచిస్తాయి. దుర్మార్గపు ఆలోచన చేసే వారిని నియంత్రించాల్సి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకున్న న్యాయమూర్తి



స్వామివారిని దర్శించుకున్న న్యాయమూర్తి మల్లేశ్వరి

**బండి ఆత్మకూరు, మే 18, (రిపబ్లిక్ న్యూస్):** నల్లమల అటవీ ప్రాంతంలో శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారి వెలసిన ఓంకార క్షేత్రంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ టీ.మల్లేశ్వరి కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం వారు క్షేత్రానికి చేరుకోగానే ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి దంపతులు స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అమ్మవారికి కుంకుమార్చన జరిపించారు. ఆలయ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామికి ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం న్యాయమూర్తి దంపతులకు ఆలయ అధికారులు వేద ఆశీర్వచనాలు అందించి శాలువలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. వారి వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

# శిరివెళ్ల మండల సమస్యలు పరిష్కరిస్తా

**- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**-ఎంపీ బైరెడ్డి శబరిని కలిసిన శిరివెళ్ల జనసేన నాయకులు.**



నంద్యాల, నే 18, రిపబ్లిక్ న్యూస్ :: ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లోని సమస్యలు దశల వారిగా పరిష్కరిస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. ఆదివారం శిరివెళ్ళ మండలం చిన్న కంబలూరు మెట్టవద్ద నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని శిరివెళ్ళ మండలం జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ మండల కేంద్రం శిరివెళ్ల, మండల పరిధిలోని గ్రామాల్లో ఉన్న సమస్యలు జనసేన పార్టీ నాయకులు ప్రస్తావించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఎంపీని కలిసి వారిలో శిరివెళ్ళ మండల జనసేన పార్టీ నాయకులు కోటపాడు మాజీ సర్పంచ్ R ఓబుళ కొండారెడ్డి, పసుల నరేంద్ర, పెసరాయి చాంద్ బాషా, తలారి పెద్ద బాలయ్య, పటాన్ ఇబ్రహీం ఖాన్, తేజ, నాగరాజు శెట్టి, జిల్లెల విజయ సింహా రెడ్డి, గౌండ వలి, భవానీ శంకర్, నవీన్, సాయి , సి మధు తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**





**నంద్యాల క్రైం, మే 18, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

# దేశ భక్తి ఉట్టిపడేలా నంద్యాలలో తిరంగా యాత్ర

**కుల మతాలకు అతీతంగా వేలాది మంది నంద్యాల ప్రజలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వెంట తిరంగా యాత్రలో**

**భారత్ వైపు చూసే తీవ్రవాధులు ఎక్కడ దాగి ఉన్న వెతికి వేటాడి చంపడమే ఇండియన్ ఆర్మీ లక్ష్యం.**

**భారత ప్రజలకు ప్రభుత్వం ఆయుధాలు ఇస్తే పాకిస్తాన్ లోకి వెళ్లి తీవ్రవాదుల తలలు నరుకుతాం అన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల, మే 18, రిపబ్లిక్ న్యూస్ :**
అందమైన సుందర కాశ్మీర్ ను చూసి వద్దాం అనుకున్న పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపితే తీవ్రవాదలు కాశ్మీర్ లోని పహాల్గాం లో దాడి చేసి మత పరంగా విభజించి కేవలం హిందువులను వారి పిల్లలు, భార్యల ముందే అతి దారుణంగా హత్య చేయడం ఎంతో భాధేస్తోందని, ఇలాంటి ముష్కరులకు భూమి మీద బ్రతికే అర్హత లేదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
భారత త్రివిధ దళాలు పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాధులపై నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ అద్భుతంగా విజయం సాధించిన సందర్బంగా ఆదివారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి నాయకత్వంలో భారీ తిరంగా ర్యాలీ నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి గాంధీ చౌక్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐకృత వర్ధిల్లాలి అనే నినాధాలతో ఉత్సహంగా సాగి మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ చౌక్ లోనే సైనికులు, మాజీ సైనికులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆధ్వర్యంలో సన్మానం చేసి, అమర జవాన్ మురళీ నాయక్ కు, పహాల్గాం మృతులకు సంతాపం తెలిపారు.
ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ డాక్టర్



బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, పాకిస్తాన్ పై భారత్ ముందు యుద్ధం మొదలు పెట్టలేదన్నారు. అయితే భారత్ జోలికి వస్తే తాటా తీస్తామని భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్ధమయ్యేలా నిరూపించారని. ఆపరేషన్ సింధూర్ ఇది ట్రైటిల్ మాత్రమేనని అసలు సినిమా ముందుందని మన రక్షణ, హోం మంత్రులు ఇప్పటికే చెప్పారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాధులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ది చెప్పడం జరిగిందని, ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు. మా నంద్యాల ప్రజలకు ప్రభుత్వం తుపాకులు ఇస్తే పాకిస్తాన్ లోకి వెళ్లి తీవ్రవాధుల తలలు తెస్తాం అంటూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం తో ప్రసంగించారు. ఈ తిరంగా ర్యాలీలో నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారటీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్, టీడీపీ యువనేత ఎన్ ఎం డీ ఫిరోజ్, శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్. జి. రామకృష్ణా రెడ్డి, దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ బాబన్, సెంట్రల్ సివిల్ సప్లయ్ కమిటీ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు, బార్ అసోసియేషన్, నంద్యాల వైద్యుల సంఘం, పలు విద్యాసంస్థల అధినేతలు, అధ్యాపకులు, ఉపాధ్యాయ , ఉద్యోగ, విద్యార్థి, మహిళా, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, ఎన్ సి సి విద్యార్థులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో తిరంగా యాత్ర ర్యాలీ





**నంద్యాల ప్రతినిధి, మే 18, రిపబ్లిక్ న్యూస్ :-**
దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాల వల్లే భారత భూభాగంలో మనందరం ఆనందంగా జీవిస్తున్నామని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించిన భారీ తిరంగా యాత్ర ర్యాలీలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో పాటు నంద్యాల పార్లమెంటు సభ్యులు డా. బైరెడ్డి శబరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పెహాల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, మన భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత - ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శనమని కలెక్టర్ తెలిపారు. దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగ్నమైన మన సైనికులకు మనమందరం సంఘీభావం తెలపాలన్నారు. తిరంగా యాత్ర ర్యాలీలో స్వచ్ఛందంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్థమయ్యేలా నిరూపించారన్నారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు.
నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నుంచి గాంధీ చౌక్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐకృత వర్ధిల్లాలి అనే నినాదాలతో ఉత్సహంగా సాగింది. మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న సైనికులు, మాజీ సైనికులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆధ్వర్యంలో సన్మానం చేసారు. యుద్ధంలో అసువులు బాసిన అమర జవాన్ మురళీ



నాయక్ కు, పహాల్గాం మృతులకు వారు సంతాపం తెలిపారు. ఈ తిరంగా ర్యాలీలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనారటీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తాక్ అహమ్మద్, యువనేత ఎన్ ఎం డీ ఫిరోజ్, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్. జి. రామకృష్ణా రెడ్డి, దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ బాబన్, సెంట్రల్ సివిల్ సప్లయ్ కమిటీ డైరేక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, మాజీ సైనికులు, సైనిక కుటుంబాలు, బార్ అసోసియేషన్, నంద్యాల వైద్యుల సంఘం, పలు విద్యాసంస్థల అధినేతలు, అధ్యాపకులు, ఉపాధ్యాయ , ఉద్యోగ, విద్యార్థి, మహిళా, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, ఎన్ సి సి విద్యార్థులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోసిగిలో 50 అడుగుల జాతీయ పథకం తో తిరంగా ర్యాలీ

**మంత్రాలయం మే19(రిపబ్లిక్ న్యూస్)ప్రతినిధి:**-పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా కోసిగిలోని ప్రధాన రోడ్డులో ఆదివారం టీడీపీ, జనసేన, బిజెపి అన్ని పార్టీ లు కలిసితిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్రారెడ్డి, బీజేపీ రాముడు తో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు. 50అడుగుల మన భారతదేశం జాతీయ పథకం పట్టుకుని ర్యాలీ గా బయలుదేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి ప్రతికారంగా సైనిక బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందుర్ మన దేశ సత్తాను ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి సర్కిల్ వరకు భారీ జెండాతో ర్యాలీ నిర్వహించారు. భారత్ అంటే పాకిస్తాన్ కు వణుకు









పుట్టిందన్నారు.మన దేశం జోలికి వస్తే ఏం జరుగుతుందో 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. పాక్ లోని ఉగ్రవాద శిబిరాలు ధ్వంసం చేసి. మనపై దాడికి ప్రయత్నించిన శత్రుసేనను తిప్పికొట్టి , వాళ్ల సైనిక, వాయు స్థావరాలను దెబ్బకొట్టిన ఘనత నిస్సందేహంగా మన సైనికులదేనన్నారు.మన దేశ శౌర్యపరాక్రమాలను ఘనంగా చాటిన సైనికులు, త్రివిధ దళాలకు సంఘీభావంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రకు ప్రజల నుంచి వస్తున్న మద్దతు అమోఘమన్నారు. స్వచ్ఛందంగా పాల్గొంటున్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తు రెడ్డి , రామిరెడ్డి,అయ్యన్న, బీజేపీ నాయకులు చెప్పు, జనసేన నాయకులు ఆయా గ్రామాల నాయకులు , మండల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో అక్రమ రవాణా, అసాంఘీక కార్యకలాపాలు అడ్డుకట్ట నంద్యాల జిల్లా పోలీసులు





నంద్యాల క్రైం, మే 18, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీ చేపట్టారు.అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చెయ్యాలని, రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు, గొడవలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.గ్రామ, పట్టణ శివారు ప్రాంతాలలో నేరాలు జరిగే ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాత్రి వేళలో అనవసరంగా తిరిగే వారిపై ప్రత్యేక దృష్టి ఉంచి వారి వేలిముద్రలు సేకరించాలి అవసరమైతే చర్యలు తీసుకోవాలి. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టీవ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశించారు. జాతీయ రహాదారులపై రాంగ్ రూట్ లలో వెళ్ళవద్దు. గమ్యాలకు సురక్షితంగా చేరాలని, ఇతరులకు, మీకు ప్రాణనష్టం జరగకుండా వాహనాలు నడపాలని సూచించారు.

# నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక వితరణ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 18( రిపబ్లిక్ న్యూస్):**జ జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బూట్ల రాజేందర్ ఇటీవల సౌదీ లో రోడ్డు ప్రమాదం లో మృతి చెందడం తో ఆ నిరుపేద కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం అందిస్తున్న విషయం విధితమే. కాగా బీజేవైఎం జిల్లా నాయకుడు తిరుమల ప్రమోద్ గౌడ్ సోషల్ మీడియాలో బూట్ల రాజేందర్ కుటుంబ పరిస్థితుల గురించి పోస్ట్ చేసి, తన మిత్ర బృందం ద్వారా పోగుచేసిన రూ. 5600 /- లను ఆదివారం మృతుడు రాజేందర్ భార్య, పిల్లలకు అందజేశాడు. భవిష్యత్తులో మృతుని ఇద్దరు పిల్లలకు విద్యాపరంగా కావాల్సిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు అందజేస్తానని ప్రమోద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజేందర్ కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు తిరుమల ప్రమోద్ గౌడ్ సామాజిక స్పృహ, ఉదారత భావాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం లో బూట్ల తిరుపతి, బచ్చల నరేష్, ఆవుల నర్సింహ చారి , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరులకు నష్టపరిహారం చెల్లించాలి

**- నంది మేడారం ఫ్యాక్స్ చైర్మన్ బలరాం రెడ్డి**

**పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి, మే 18( రిపబ్లిక్ న్యూస్)**



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం లోని బొమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు కొమ్ము కనకయ్య, కొమ్ము రాజేశం, రేచవేని మల్లేశం, సమ్మెట కొమురయ్య, దాడి నాగయ్య ల గొర్రెలు తీవ్ర అస్వస్థకు గురై 96 గొర్రెలు మృత్యువాత పడగా, మరో 20 గొర్రెలు తీవ్ర అస్వస్థకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయనే సమాచారం తెలుసుకున్న నంది మేడారం పాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి గొర్రెల కాపరులను పరామర్శించి, పూర్తి వివరాలు బాధితులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బలరాం రెడ్డి మాట్లాడుతూ రెండు రోజులుగా గొర్రెలు మృత్యువాత పడటం చాలా బాధాకరం మూగజీవాలు చనిపోవడంతో దాదాపు 15 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని, వెంటనే ప్రభుత్వం స్పందించి గొర్రెల కాపరులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో బొమ్మరెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గాగిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బత్తిని తిరుపతి, గ్రామ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు రాజారపు లింగయ్య, యాదవ సంఘం నాయకులు రాజారపు తిరుపతి యాదవ్, ఆవుల లత, దాడి సదయ్య యాదవ్, ఆవుల శ్రీనివాస్, పుట్ట కొమురయ్య, సంకరి నర్సింగం, రాజారాపు బుచయ్య, గాజంగి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# చల్లని కబురు..

**27న కేరళను తాకనున్న నైరుతి రుతుపవనాలు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మే 18 (రిపబ్లిక్ న్యూస్)**



ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు చల్లటి కబురు అందింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే భారత్ లో ప్రవేశించనున్నట్లు వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈ సారి మాత్రం మే 27 నాటికే కేరళను తాకే అవకాశం ఉందని ఐఎండీ ప్రకటించింది. గత ఏడాది మే 30న, 2023లో జూన్ 8న, 2022లో మే 29న రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. మే 21నాటికి బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని ఆ తర్వాత పరిస్థితులన్నీ అనుకూలిస్తే ముందుగా కేరళను తాకుతాయని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు.

# హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను రూపుమాపాలి

**జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్**




**అనంతపురం మే 18 ( రిపబ్లిక్ న్యూస్ ):**హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తులు పట్ల వివక్షను రూపుమాపాలని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే ని నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రపంచవ్యాప్తంగా మే నెల మూడవ ఆదివారం అంతర్జాతీయ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే ని నిర్వహించడం జరుగుతోందన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై పోరాటంలో అసువులు బాసిన వారిని స్మరించడం, హెచ్ఐవి తో జీవిస్తున్న వ్యక్తులు పట్ల వివక్షను రూపుమాపటం, హెచ్ఐవి సోకే ప్రమాదం ఎక్కువగా ఉన్న సమూహాలైన సెక్స్ వర్కర్లు, స్వలింగ సంపర్కులు వంటి వారిపట్ల వివక్షను దూరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ సంవత్సరం నినాదం "హెచ్ఐవి ఎయిడ్స్ తో చనిపోయిన వారిని మేము గుర్తించుకుంటాం, మేము మాట్లాడతాం, మేము నడిపిస్తాం" అనే నినాదంతో ఈ స్మారక దినాన్ని జరుపుకుంటున్నమన్నారు. జిల్లా సూపర్వైజర్ జి.వి.రమణమాట్లాడుతూ...ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి ఎయిడ్స్ తో చనిపోయిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు, హెచ్ఐవి ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి మేమున్నాము అనే భరోసా ఇవ్వడం ఈ దినం యొక్క ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మురళి, నారాయణస్వామి, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, రిడ్స్ క్రిష్టప్ప, రామాంజనేయులు, జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గొర్రెలు మృత్యువాత

## సందర్శించిన ప్రభుత్వ విప్ -అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## ప్రభుత్వం తరపున అన్ని విధాలా ఆదుకుంటానని బాధితులకు భరోసా





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ధర్మారం మే18 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో అస్వస్థకు గురై గత రెండు రోజులుగా శు క్ర వారం నుండి మృత్యువు వాత పడుతున్న గొర్రెలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మందల వద్దకు వెళ్లి పరిశీలించారు అనంతరం జిల్లా పశువైద్యాధికారి మండల పశువైద్యాధికారులతో జరుగుతున్న ట్రీట్మెంట్ ను అడిగి తెలుసుకున్నారు అనంతరం జిల్లా కలెక్టర్ తో జాయింట్ డైరెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడి బాధితులకు తగిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు నేటి వరకు 96 గొర్రెలు మృత్యువాత పడ్డాయి, మరో 20 గొర్రెలు తీవ్ర అస్వస్థకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని గొర్రెల పెంపకం దారులు ఆందోళన చెందుతున్నారు,గొర్రెల కాపర్లు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొమ్ము కనకయ్య, కొమ్ము రాజేశం, రేచవేని మల్లేశం,సమ్మెడ కొమురయ్య,దాడి నాగయ్య లకు చెందిన గొర్రెలు, మృత్యువాత పడ్డాయని తెలిపారు పెద్ద గొర్రెపోతులు గొర్రెలు అన్నీ కలిపి 15 లక్షల రూపాయల విలువ గల సొమ్మును కోల్పోయామని బాధితులు ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మొరపెట్టుకున్నారు మిగతా ఉన్న గొర్లు కూడా ప్రమాదంలో ఉన్నట్టుగా ఆందోళన చెందుతున్న గొర్రెలను ప్రభుత్వ వైద్యాధికారులు దగ్గరుండి ట్రీట్మెంట్ చేస్తున్నారు గొర్రెల కాపరులు,సుమారు 500 గొర్రెలను పెంపకం చేస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ యాదవ సంఘం నాయకులు గొర్రెల కాపారులకు అండగా నిలబడ్డారు యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్,గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్,రాష్ట నాయకులు సిలారపు పర్వతాలు యాదవ్,గొర్రెల పెంపకం దారుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్,లు ప్రభుత్వపరంగా తొందరగా స్పందించి హామీ ఇచ్చినందుకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో సతీష్, బొమ్మరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు రాదారపు లింగయ్య, సంధినేని కొమరయ్య,రేషవేణి మహేష్, సంకరి నర్సింగం,మదన్ మోహన్,ఆవుల కుమారస్వామి,యువజన నాయకులు నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్,మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, మాజీ ఎంపీపీ కొడారి అంజన్న,%ూవీజ% మాజీ చైర్మన్ కొత్త నరసిహాలు,జనగామ తిరుపతి సొగల తిరుపతి, ఓరం చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు

# తెదేపా మహానాడు ను జయప్రదం చేయాలి

**- కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ మానుక ప్రవీణ్ కుమార్**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 18( రిపబ్లిక్ న్యూస్)**





జగిత్యాల జిల్లాలోని కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నవారికి ఐడి కార్డులను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి మానుక ప్రవీణ్ కుమార్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన ఎన్నో వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ ప్రజలలో చిరస్థాయిగా నిలిచి పోయాయని పేర్కొన్నారు. డ్వాక్రా మహిళా సంఘాల ద్వారా రాష్ట్రంలోని మహిళలందరినీ చైతన్యవంతులను చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. హైదరాబాదులో ఐటీ రంగాన్ని నెలకొల్పి కొన్ని లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ప్లాన్ మరియు ఫ్లైఓవర్ బ్రిడ్జిలు ,బిజినెస్ స్కూల్స్ ,మెడికల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయించారన్నారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వం అనే నినాదంతో పేద ప్రజల సమస్యలు పరిష్కరించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనని వెల్లడించారు. ఈనెల 27, 28, 29 తేదీలలో కడప జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గం నుండి టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి. సాదుల్లా ,మండల టిడిపి నాయకులు దామెర లక్ష్మారెడ్డి ,దామెర రాజలింగం, మునుగంటి నర్సయ్య, ఏనుగు చినరాజిరెడ్డి, ముసుగు గంగారెడ్డి, కటకం శంకర్, నలువాల నగేష్, మామిడిపల్లి నర్సయ్య, చిప్ప రాజశేఖర్, కోరుట్ల మండల టిడిపి నాయకులు కటకం మహదేవ్, గంగులు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు

**చివరి రోజు వైభవంగా సాగిన కార్యక్రమాలు - మూడు గ్రామాల్లో విందు భోజనాలతో సందడి వాతావరణం**

**భారీ స్థాయిలో విందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్**





**శ్రీ సత్య సాయి మే 18 ( రిపబ్లిక్ న్యూస్ )**
వెంకటాపురం గ్రామంలో ఐదు రోజులపాటు ఎంతో వైభవంగా సాగిన శ్రీ దుర్గమాంబ జాతర మహోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. చివరి రోజున గ్రామ పొలి కార్యక్రమంతో వేడుకలు ముగిసాయి. దాదాపు 64 ఏళ్ల తర్వాత శ్రీ నసనకోట దుర్గమాంబ జాతర మహోత్సవాలు నిర్వహించడం ఇదే తొలిసారి. సుమారు నెలరోజుల పాటు మూడు గ్రామాల ప్రజలు ఎంతో కష్టపడి ఏర్పాట్లు చేశారు. ఐదు రోజులపాటు దుర్గమ్మ, ముత్యాలమ్మ, ఎల్లమ్మ, గంగమ్మ, పోతురాజుల స్వాములకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం కూడా వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు పరిటాల శ్రీరామ్ స్వయంగా దగ్గరుండి ఈ జాతర మహోత్సవాల్ని నిర్వహించారు. ప్రతి కార్యక్రమంలోనూ పరిటాల కుటుంబం పాల్గొంటూ నసనకోట, వెంకటాపురం, గంగంపల్లి గ్రామాల ప్రజలను ఐక్యం చేసి జాతర మహోత్సవాలను నిర్వహించారు. చివరి రోజు గ్రామ పొలి అనంతరం మూడు గ్రామాల్లో విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. చాలా ఏళ్ల తర్వాత జాతర మహోత్సవం జరగడంతో ప్రతి ఇంట్లోనూ బంధువుల సందడి కనిపించింది. వెంకటాపురంలో భారీ స్థాయిలో విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్, సిద్దార్థ స్వయంగా అథితులకు భోజనం వడ్డించారు. కర్ణాటకకు చెందిన మాజీ మంత్రి వెంకటరమణప్ప, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ తో పాటు పలువురు ప్రముఖులు కూడా చివరి రోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. 800 ఏళ్లకు పైగా చరిత్ర ఉన్న ఆలయ విశిష్టతను తెలిపే విధంగా ఈ జాతర మహోత్సవాలు జరిగాయని ఎమ్మెల్యే పరిటాల సునీత,అన్నారు. నెలరోజుల పాటు కష్టపడ్డ ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇకనుంచి జాతర మహోత్సవాలు తరచుగా జరుగుతాయని తెలిపారు. దుర్గమాంబ ఆశీస్సులతో మూడు గ్రామాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# ప్లేఆఫ్స్‌కు పంజాబ్



## 10 పరుగులతో ఓడిన రాజస్థాన్

### తిప్పేసిన హర్‌ప్రీత్ వధేరా, శశాంక్ మెరుపులు



జైపూర్: లెఫ్టామ్ స్పిన్నర్ హర్‌ప్రీత్ బ్రార్ (3/22) కీలక వికెట్లతో మ్యాచ్‌ను మలుపు తిప్పడంతో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 10 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. నేహల్ వధేరా (37 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 70), శశాంక్ సింగ్ (30 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59 నాటౌట్) ధనాధన్ అర్ధ శతకాలతో చెలరేగారు. మరో మ్యాచ్‌లో గుజరాత్ జట్టు ఢిల్లీని ఓడించడంతో పంజాబ్.. పదేళ్ల సుదీర్ఘ విరామానంతరం ప్లే ఆఫ్స్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. చివరిసారిగా 2014లో పేఆఫ్స్ చేరిన పంజాబ్.. ఆ సీజన్‌లో రన్నరప్‌గా నిలిచింది. తొలుత పంజాబ్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 219 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (30) రాణించాడు. తుషార్ దేశ్‌పాండే రెండు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో రాజస్థాన్ ఓవర్లన్నీ ఆడి 209/7 స్కోరు మాత్రమే చేసింది. ధ్రువ్ జురెల్ (53), యశస్వి జైస్వాల్ (50) హాఫ్ సెంచరీలు వృథా అయ్యాయి. జెన్సన్, ఒమర్జాయ్ చెరో రెండు వికెట్లు దక్కించుకొన్నారు. హర్‌ప్రీత్ బ్రార్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**ఆరంభం అదిరినా..:** రాయల్స్ ఓపెనర్లు జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ (40) తొలి వికెట్‌కు 29 బంతుల్లోనే 79 పరుగులతో ఛేదనను ధాటిగా ఆరంభించారు. అయితే, ఐదో ఓవర్‌లో హర్‌ప్రీత్ బౌలింగ్‌కు దిగడంతో సీన్ మారింది. వైభవ్‌ను అవుట్ చేసిన హర్‌ప్రీత్ బ్రేక్‌ను అందించాడు. ఆ తర్వాత 9వ ఓవర్‌లో జైస్వాల్‌ను పెవిలియన్ చేర్చిన బ్రార్.. రాజస్థాన్ జోరుకు కళ్లెం వేశాడు. శాంసన్ (20)ను ఒమర్జాయ్ అవుట్ చేయగా.. పరాగ్ (13)ను కూడా హర్‌ప్రీత్ బౌల్డ్ చేయడంతో 14 ఓవర్లకు రాజస్థాన్ 146/4తో నిలిచింది. డెత్ ఓవర్లలో జురెల్ ధాటిగా ఆడుతూ ఆశలు రేపాడు. కానీ, ఆఖరి ఓవర్‌లో విజయానికి 22 రన్స్ కావల్సి ఉండగా.. జురెల్, హసరంగ (0)ను అవుట్ చేసిన జెన్సన్ జట్టును గెలిపించాడు.

**తడబడి నిలబడి..:** టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొన్న పంజాబ్ పవర్‌ప్లేలోనే 34/3తో కష్టాల్లో పడినా.. వధేరా, శశాంక్ సింగ్ అర్ధ శతకాలతో ఆదుకోవడంతో భారీ స్కోరు చేసింది. ఓపెనర్లు ఆర్య (9), ప్రభ్‌సిమ్రన్ (21)ను దేశ్‌పాండే వెనక్కిపంపగా.. ఓవెన్ (0)ను మఫాక డకౌట్ చేశాడు. ఈ దశలో వధేరాకు జతకలసిన కెప్టెన్ అయ్యర్ నాలుగో వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశాడు. అయితే, అయ్యర్‌ను పరాగ్ క్యాచవుట్ చేయడంతో క్రీజులోకి వచ్చిన శశాంక్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కానీ, అర్ధ శతకం పూర్తి చేసుకొన్న వధేరాను ఆకాశ్ అవుట్ చేయడంతో.. ఐదో వికెట్‌కు 58 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక, డెత్ ఓవర్లలో శశాంక్, అజ్మతుల్లా ఒమర్జాయ్ (21 నాటౌట్) 24 బంతుల్లో 60 పరుగులు జోడించడంతో.. పంజాబ్ స్కోరు 220 మార్క్‌కు చేరువైంది.

# కోహ్లీ రికార్డు బద్దలు కొట్టిన కేఎల్ రాహుల్



టీ20 క్రికెట్ చరిత్రలో భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 8000 పరుగులు పూర్తి చేసిన భారతీయ ఆటగాడిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించాడు. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును రాహుల్ అధిగమించడం విశేషం.

ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన కీలక ఐపీఎల్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున బరిలోకి దిగిన కేఎల్ రాహుల్ ఈ మైలురాయిని చేరుకున్నాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లో కగిసో రబాడా బౌలింగ్‌లో ఒక ఫోర్, ఒక సిక్స్ బాదిన రాహుల్, ఈ ఫీట్‌ను అందుకున్నాడు. కేవలం 224 టీ20 ఇన్నింగ్స్‌ల్లోనే రాహుల్ 8000 పరుగుల మార్కును చేరుకోగా, విరాట్ కోహ్లీ ఇందుకోసం 243 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. అంటే, కోహ్లీ కంటే ఏకంగా 19 ఇన్నింగ్స్‌ల ముందే రాహుల్ ఈ ఘనతను సాధించాడు.

ప్రపంచవ్యాప్తంగా చూసుకుంటే, టీ20ల్లో అత్యంత వేగంగా 8000 పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కేఎల్ రాహుల్ మూడో స్థానంలో నిలిచాడు. వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ (213 ఇన్నింగ్స్‌లు) అగ్రస్థానంలో ఉండగా, పాకిస్థాన్‌కు చెందిన బాబర్ ఆజమ్ (218 ఇన్నింగ్స్‌లు) రెండో స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ (243 ఇన్నింగ్స్‌లు) నాలుగో స్థానంలో, పాకిస్థాన్ ఆటగాడు మహమ్మద్ రిజ్వాన్ (244 ఇన్నింగ్స్‌లు) ఐదో స్థానంలో కొనసాగుతున్నారు. తన టీ20 కెరీర్‌లో రాహుల్ ఇప్పటివరకు ఆరు సెంచరీలు, 69 అర్ధసెంచరీలు నమోదు చేయడం, వివిధ ఫార్మాట్లు, లీగ్‌లలో అతని నిలకడైన ప్రదర్శనకు నిదర్శనం.

ఈ మ్యాచ్‌కు ముందు, 8000 పరుగుల మైలురాయిని అందుకోవడానికి రాహుల్‌కు 33 పరుగులు అవసరం కాగా, పవర్‌ప్లేలోనే వేగంగా ఆడి ఆ లక్ష్యాన్ని చేరుకున్నాడు. కాగా, ఈ సీజన్‌లో చాలా మ్యాచ్‌ల్లో నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసిన రాహుల్‌ను, ప్లేఆఫ్ రేసులో కీలకమైన చివరి దశ మ్యాచ్‌ల నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది.

# పిల్లలు ఫ్రీగా మ్యాచ్‌లను చూడొచ్చు..



ప్రస్తుత కాలంలో టెస్ట్ క్రికెట్ పట్ల క్రేజ్ తగ్గిపోతోంది. ఈ ఫార్మాట్‌ను ప్రోత్సహించడానికి అందరూ కొత్త వ్యూహాలను అవలంభిస్తున్నారు. అందుకే ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు ప్రైజ్ మనీని రెట్టింపు కంటే ఎక్కువ చేసింది. ఇంతలో ఓ క్రికెట్ బోర్డు టెస్ట్ మ్యాచ్‌ల సమయంలో పిల్లలకు ప్రవేశాన్ని ఉచితంగా కల్పించింది. ఈ కీలక నిర్ణయాన్ని వెస్టిండీస్ క్రికెట్ బోర్డు తీసుకుంది. వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ సందర్భంగా స్టేడియంలోకి పిల్లలకు ప్రవేశం ఉచితం అని క్రికెట్ వెస్టిండీస్(%జఔ×%) వెల్లడించింది.వచ్చే నెలలో ప్రారంభమయ్యే 3 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో వెస్టిండీస్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే మ్యాచ్‌ను చూడటానికి కరేబియన్‌లోని పిల్లలు ఒక్క పైసా కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. క్రికెట్ వెస్టిండీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రిస్ డెహ్రింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు. బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్, గ్రెనడాలోని గ్రెనడా నేషనల్ స్టేడియం, జమైకాలోని సబీనా పార్క్‌లలో జరగనున్న టెస్ట్ మ్యాచ్‌లకు పిల్లలకు ఉచిత ప్రవేశం కల్పించనున్నారు.కెన్సింగ్టన్ ఓవల్‌లో 'వెస్టిండీస్ హెూమ్-ఫుల్ ఆఫ్ ఎనర్జీ' ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా డెహ్రింగ్ మాట్లాడుతూ.. క్రికెట్ వెస్టిండీస్ కొత్త విధానంలో భాగంగా ఈ చొరవ ప్రారంభించబడిందని అన్నారు. ప్రతి బిడ్డకు టెస్ట్ క్రికెట్ ఆడటం అనేది మానవ హక్కు అని క్రికెట్ వెస్టిండీస్ తాము నమ్ముతున్నామన్నారు. కరేబియన్‌లో టెస్ట్ క్రికెట్ ఆడటం అనేది మానవ హక్కు అని.. అందుకే ఆ సంవత్సరం మొదటిసారిగా పిల్లలందరూ టెస్ట్ మ్యాచ్‌లను ఉచితంగా చూడగలిగే విధానానని రూపొందిస్తున్నామని ఆయన అన్నారు. మీకు టికెట్ అవసరం లేదని.. అది మీ హక్కు అంటూ డెహ్రింగ్ పేర్కొన్నారు. అయితే ఎంత వయస్సు వరకు పిల్లలకు ఉచిత ప్రవేశం లభిస్తుందో ఇంకా తెలియరాలేదు.

# ఓపెనర్ల విధ్వంసం..

## గుజరాత్ చేతిలో ఢిల్లీ చిత్తు !



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా నేడు ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జట్టు ఘన విజయం సాధించింది. గుజరాత్ ఓపెనర్ల విధ్వంసంతో ఢిల్లీ జట్టు ఘోరంగా ఓడిపోయింది. 200 పరుగుల టార్గెట్ తో బరిలోకి దిగిన గుజరాత్.. ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించింది.

ఓపెనర్లు సాయి సుదర్శన్ (61 బంతుల్లో 108) సెంచీరతో విజృంభించాడు. మరోవైపు కెప్టెన్ శుభమన్ గిల్ సైతం (53 బంతుల్లో 93) దంచేశాడు. వీరిద్దరూ కలిసి ఢిల్లీ బౌలర్లకు చుక్కలు చూపించారు. దీంతో గుజరాత్ జట్టు 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది.



# క్రికెటర్లకు పెయిడ్ ఫ్యాన్స్ ఉన్నారు



న్యూఢిల్లీ: కొందరు క్రికెటర్లకు పెయిడ్ ఫ్యాన్స్ ఉన్నారని భారత జట్టు మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. అయితే ఆ క్రికెటర్లు ఎవరో అతడు వెల్లడించలేదు. ఓ క్రీడా చానెల్ చర్చలో హర్భజన్ మాట్లాడుతూ 'ఆడినంత కాలం ధోనీ ఐపీఎల్‌లో కొనసాగాలి. మహీ ఇంకా ఐపీఎల్ ఆడాలని అతడి ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు. వారంతా ధోనీకి నిజమైన అభిమానులు. అయితే సోషల్ మీడియాలో కొందరు ఫ్యాన్స్ ఉంటారు. వారు మాత్రం డబ్బులు తీసుకొనే అభిమానులు. వారిని వదిలేయండి. వారిపై చర్చ సాగిస్తే దానికి అంతూ..దరీ ఉండదు' అని వ్యాఖ్యానించాడు. అదే చర్చలో పాల్గొన్న మరో భారత ఆటగాడు ఆకాశ్ చోప్రా కల్పించుకొని 'భజ్జీ భాయ్..మరీ అలా నిజాలు చెప్పకు' అని నవ్వుతూ అన్నాడు.



# హెడ్‌కు కొవిడ్

న్యూఢిల్లీ: సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ కొవిడ్ బారిన పడ్డాడు. దీంతో అతను సోమవారం లఖ్‌నవూ జట్టుతో జరిగే మ్యాచ్‌కు అందుబాటులో ఉండడం లేదని సన్‌రైజర్స్ చీఫ్ కోచ్ వెటోరి ఆదివారం ప్రకటించాడు. అయితే.. హెడ్‌కు ఎప్పుడు, ఎక్కడ వైరస్ సోకిందన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. పూర్తిగా కోలుకున్న తర్వాత హెడ్ జట్టుతో కలుస్తాడని తెలిపాడు.

# బెల్లంకొండ భైరవం ట్రైలర్.. యాక్షన్ వేరే లెవెల్..

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లీడ్ రోల్ లో నటిస్తున్న లేటెస్ట్ మూవీ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో టాలెంటెడ్ హీరోలు నారా రోహిత్, మంచు మనోజ్ పవర్ ఫుల్ రోల్స్ లో యాక్ట్ చేస్తున్నారు. ఆనంది, అదితి శంకర్, దివ్య పిళ్లై హీరోయిన్స్ గా యాక్ట్ చేస్తున్నారు. జయసుధ కీలక పాత్రలో కనిపించనున్నారు.

తమిళంలో సూపర్ హిట్ గా నిలిచిన గరుడన్ కు రీమేక్ గా భైరవం తెరకెక్కగా.. తెలుగు నేటివిటీకి తగ్గట్టు మేకర్స్ మార్పులు చేశారు. అయితే ఇప్పటికే భైరవంపై ఆడియన్స్ లో మంచి అంచనాలు నెలకొన్నాయి. పోస్టర్స్, సాంగ్స్, టీజర్ అన్నీ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. మూవీ కచ్చితంగా వర్కౌట్ అవుతుందన్న ఫీలింగ్ అందరిలో ఏర్పడింది.దీంతో మూవీ టీమ్ ఫుల్ జోష్ లో ఉంది. తాజాగా ట్రైలర్ ను రిలీజ్ చేసింది. 'పవిత్రాణాయ సాధూనాం.. వినాశాయ చదుష్కృతాం.. ధర్మస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే' అంటూ భగవద్గీతలోని శ్లోకంతో ట్రైలర్ పవర్ ఫుల్ గా స్టార్ట్ అయింది. ఆ తర్వాత 'కృష్ణుడు గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు ధర్మాన్ని కాపాడటం కోసం దేవుడే ఏదో రూపంలో వస్తాడు' అంటూ జయసుధ చెబుతున్న డైలాగ్ బ్యాక్ గ్రౌండ్ లో వస్తుంది.

అప్పుడే బెల్లంకొండ శ్రీనివాస్ ఓ రేంజ్ ఎలివేషన్స్ తో ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత నారా రోహిత్, మంచు మనోజ్ తో పాటు హీరోయిన్స్ ను పరిచయం చేశారు మేకర్స్. జయసుధ కీలక పాత్రలో నటిస్తున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. ముగ్గురు హీరోలకు సినిమాలో మేకర్స్ అదిరిపోయే రీతిలో ఎలివేషన్స్ ఇచ్చినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టంగా అర్థమవుతుంది.ముగ్గురు మిత్రులు.. ఓ ఆలయం చుట్టూ సాగే యాక్షన్ మూవీగా తెరకెక్కించినట్లు తెలుస్తోంది. అమ్మవారి నగలు, భమికి సంబంధించిన పట్టా పేపర్స్ ను కాపాడేందుకు యువకులు ఏం చేశారన్నది ఆసక్తిని కలిగిస్తోంది. బెల్లంకొండ శ్రీనివాస్ తనలోని టాలెంట్ మొత్తాన్ని చూపించినట్లు క్లియర్ గా కనిపిస్తోంది. గతంలో కంటే ఈసారి కథానాయకుడిగా మరింత పవర్ఫుల్ గా కనిపిస్తున్నాడు. ఇక కీలక పాత్రల్లో నటించిన మంచు మనోజ్, నారా రోహిత్ సినిమా కోసం బాగానే కష్ట పడినట్లు స్పష్టంగా అర్థమవుతోంది.




శ్రీ చరణ్ పాకాల అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్ కు మెయిన్ అసెట్ గా మారింది. రాధామోహన్ ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. ముఖ్యంగా ట్రైలర్ లోని డైలాగ్స్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. 'ఈ సారి ఉత్సవాల్లో తెగేది మేక కాదురా పీక'.. 'చనిపోయిన వాళ్లను తగలబెట్టడం మన ఆచారం, వాళ్లతో పాటు మన భవిష్యత్తును తగలెట్టేసుకోవడం మూర?త్వం'.. ఎదుటోడు మన మీద కన్నేసే లోపే మనం వాడి మీద మన్నేసెయ్యాలి.. మన వాళ్ల కోసం మన వాళ్లనే చంపుకునే మహాభారతం..' అంటూ ముగ్గురు హీరోలు చెప్పిన డైలాగ్స్.. సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. మరి చూడాలి మూవీ ఏ రేంజ్ లో హిట్ అవుతుందో..

# అమరావతి టూ ముంబై ఓజీ రౌండ్లు



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీషూటింగ్ కి హాజరవుతోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే షూటింగ్ జరుగుతుంది. ఈ నేపథ్యంలో పవన్ సెట్స్ కు వెళ్తున్నారు. వీలైనంత త్వరగా చిత్రీకరణ పూర్తి చేయాలని పవన్ కూడా యాక్టివ్ గా పనిచేస్తున్నారు. గ్యాంగ్ స్టర్ స్టోరీ కావడంతో ముంబైలో చాలా భాగం షూటింగ్ ప్లాన్ చేసారు. ఇప్పటికే కొన్ని షెడ్యూల్స్ కూడా పూర్తిచేసారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ షెడ్యూల్ అనంతరం కొత్త షెడ్యూల్ మళ్లీ ముంబైలో ప్లాన్ చేస్తున్నారుట.దీంతో పవన్ కూడా ముంబై వెళ్లాల్సి ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈవారంలోనే కేబినేట్ మీటింగ్ కూడా ఉంది. దానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తప్పక హాజరవ్వాలి. ఈ మీటింగ్ అనంతరం పవన్ ముంబై షెడ్యూల్ లో జాయిన్ అవుతారని తెలుస్తోంది. దాదాపు రెండు వారాల పాటు పవన్ టీమ్ తో ముంబైలోనే ఉంటారని సమాచారం. మధ్యలో అవసరమైతే పవన్ అమరావతికి రావాల్సి ఉంటుంది.కేబినేట్ సమావేశంపై మళ్లి రివ్యూ సమావేశం ఉండొచ్చు. భేటీకి సంబంధించిన పనులు కూడా ప్రారంభ మవుతాయి. వాటిని కూడా పవన్ పర్యవేక్షించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పవన్ ముంబై టూ అమరావతి రౌండ్లు వేయాల్సిందే. ఇప్పటికే షూటింగ్ డిలే అయిన నేపథ్యంలో ఈసారి మాత్రం ఎలాంటి ఆలస్యానికి ఛాన్స్ ఇవ్వకుండా పూర్తి చేయాలని పవన్ సైతం పట్టుదలతో ఉన్నారు.ఇటీవలే వీరమల్లు..భగత్ సింగ్ నిర్మాతలకు పారితోషికం విషయంలో మినహాయింపులు ఇచ్చిన సంగతి తెలిసిందే. సినిమాలు ఆలస్యమైన నేపథ్యంలో అడ్వాన్సులతో సరిపెట్టుకుంటానని..బ్యాలెన్స్ అమౌంట్ ఇవ్వొద్దని ..ఆ డబ్బును సినిమాకు ఖర్చు చేసి మంచి రిలీజ్ చేసుకోమని సూచించినట్లు ప్రచారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే.

# 'కన్నప్ప' నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్..

## శివుడిగా ఆకట్టుకుంటున్న అక్షయ్ కుమార్



టాలీవుడ్ డైనమిక్ స్టార్ మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న విషయం తెలిసిందే. దీంతో ఇప్పటికే చిత్రబృందం ప్రమోషనల్ కార్యక్రమాలను జోరుగా నిర్వహిస్తోంది. ఇక, ఇప్పటికే విడుదలైన సినిమా పోస్టర్లు, టీజర్లు, పాటలు 'కన్నప్ప' పై భారీ అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో తాజాగా మేకర్స్ మూవీ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో శివుడి పాత్రధారి అక్షయ్ కుమార్ మెస్మరైజింగ్ లుక్ ఆకట్టుకుంటోంది. "జూన్ 27న 'కన్నప్ప' వస్తోంది. ఇంకా 40 రోజులు మిగిలి ఉన్నాయి" అనే క్యాప్షన్‌తో మంచు విష్ణు ఈ పోస్టర్‌ను 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా షేర్ చేశారు. ఇక, బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ ఎపిక్ మూవీలో రెబల్ స్టార్ ప్రభాస్ అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి స్టార్స్ ఇతర కీలక పాత్రలు పోషించారు.

# బాలీవుడ్ మేకర్స్ దృష్టిని ఆకర్షిస్తున్న డ్రాగన్ బ్యూటీ..?

ఒక్క సినిమా హీరోయిన్ ఫేట్ మార్చేస్తుంది అని చాలా మంది కథానాయికల కెరీర్ లో ప్రూవ్ అయ్యింది. ఇప్పుడు అదే తరహాలో ఒక హీరోయిన్ ని ఓవర్ నైట్ స్టార్ ని చేసింది. అంతకుముందు నుంచి సినిమాలు చేస్తున్నా కూడా ఒక సినిమాలో అది కూడా ఆమె చేసిన సెకండ్ హీరోయిన్ రోల్ తో సూపర్ పాపులర్ అయ్యింది. ఇంతకీ ఎవరా హీరోయిన్ అంటే డ్రాగన్ బ్యూటీ కయదు లోహార్ అని తెలుస్తుంది. కోలీవుడ్ లో పలు సినిమాల్లో నటించిన అమ్మడు శ్రీవిష్ణు చేసిన అల్లూరి సినిమాలో హీరోయిన్ గా చేసింది.ఐతే అప్పుడు అసలేమాత్రం జనాల దృష్టిలో పడని కయదు రీసెంట్ గా ప్రదీప్ రంగనాథ్ చేసిన డ్రాగన్ సినిమాతో అదరగొట్టేసింది. సినిమాలో ప్రదీప్ ఫస్ట్ హాఫ్ అనుపమని లవ్ చేస్తాడు సెకండ్ హాఫ్ లో కయదుతో పెళ్లికి రెడీ అవుతాడు. డ్రాగన్ సినిమాలో కయదు ఎంట్రీ మామూలుగానే అనిపించినా సినిమా నడుస్తున్నా కొద్దీ ఆమె నచ్చేస్తుంది. ఒకదశలో కయదుతో ప్రేమలో పడేలా చేస్తుంది. ఇక అమ్మడి గ్లామర్ షోకి కూడా కుర్రాళ్లు ఫిదా అయిపోయారు.సో అలా కయదు లోహార్ డ్రాగన్ సినిమాతో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఆ సినిమా రిలీజ్ తర్వాత ఆమె సోషల్ మీడియా ఫాలోవర్స్ కూడా బీభత్సంగా పెరిగారు. మరోపక్క కయదు లోహార్ తెలుగులో విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఆ సినిమాతో అమ్మడు మరోసారి తెలుగు ఆడియన్స్ ముందుకు వస్తుంది. ఐతే సౌత్ ఆడియన్స్ ని ఎప్పటికప్పుడు వాచ్ చేస్తున్న ముంబై మేకర్స్ కయదు మీద ఉన్న ఈ బజ్ చూసి ఆమెని అక్కడ సినిమాల్లోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారట. ఓ విధంగా ఇది గొప్ప విషయమని చెప్పొచ్చు.డ్రాగన్ సినిమాతో కయదు నిజంగానే తన సత్తా చాటి అదరగొట్టే ఛాన్స్ లు అందుకుంటుంది. అమ్మడు ఇటు సౌత్ తో పాటు బాలీవుడ్ లో కూడా ఛాన్స్ అందుకుంటే మాత్రం అక్కడ ఆడియన్స్ ని కూడా తన బుట్టలో వేసుకునే ప్రయత్నం చేస్తుందని చెప్పొచ్చు. నిజంగానే కయదు బాలీవుడ్ షిఫ్ట్ అయితే మాత్రం అక్కడే టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ లు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



# ప్రభాస్ తో చేసినా

## లక్ కలిసి రాలేదు..!



మోడల్ గా రాణించి ఆ తర్వాత హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి కెరీర్ మొదట్లో అవమానాలు ఎదుర్కొని ఆ తర్వాత వరుస విజయాలతో అదరగొట్టింది అందాల భామ కృతి సనన్. మోడలింగ్ లో ఆమె రేంజ్ వేరు అనిపించుకున్న తర్వాత తెలుగులో సూపర్ స్టార్ మహేష్ తో 1 నేనొక్కడినే సినిమాతో ఆమె సిల్వర్ స్క్రీన్ ఎంట్రీ ఇచ్చింది. ఐతే ఆ సినిమా కమర్షియల్ గా పెద్దగా వర్క్ అవుట్ కాలేదు ఆ తర్వాత తెలుగులోనే నాగ చైతన్యతో దోచెయ్ సినిమా చేసింది కృతి సనన్. ఐతే అలా చిన్నగా బాలీవుడ్ షిఫ్ట్ అయ్యి అక్కడ వరుస ఛాన్స్ లు అందుకుంది. ! సినిమాలు వెబ్ సీరీస్ లు ఇలా హిందీ ఆడియన్స్ ని మెప్పిస్తూ వచ్చింది. ఐతే ఏమైందో ఏమో కానీ సడెన్ గా అమ్మడి కెరీర్ గ్రాఫ్ పడిపోయింది. బాలీవుడ్ లో ఆమెకు ఉన్న క్రేజ్ ని చూసే రెబల్ స్టార్ చేసిన ఆదిపురుష్ సినిమాలో ఛాన్స్ ఇచ్చారు. అందులో సీత పాత్రలో కృతి సనన్ ఇంప్రెస్ చేసింది. ఐతే ఆ సినిమా కూడా డిజాస్టర్ అవ్వడం వల్ల కృతి సనన్ మరింత ఇబ్బందుల్లో పడింది. ఆదిపురుష్ తర్వాత మరో రెండు సినిమాలు చేసినా లాభం లేకుండా పోయింది ఐతే లాస్ట్ ఇయర్ వచ్చిన క్రూ సినిమాతో కాస్త బెటర్ అనిపించుకుంది కృతి సనన్. ప్రస్తుతం అమ్మడు తెరె ఇష్క్ మైన్ సినిమాలో నటిస్తుంది. ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాతో మరోసారి బాలీవుడ్ లో తన స్టామినా ప్రూవ్ చేసుకోవాలని చూస్తుంది కృతి సనన్. ఈ సినిమా టీజర్ తోనే ఆడియన్స్ కి షాక్ ఇచ్చేలా చేశారు మేకర్స్. కృతి సనన్ తో పాటు ఈ సినిమా ధనుష్ కి కూడా సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని అనిపిస్తుంది. కృతి సనన్ మాత్రం ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. తప్పకుండా అమ్మడు తన మార్క్ నటనతో ఆకట్టుకుంటుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఐతే ప్రభాస్ కృతి సనన్ జోడీ బాగుంది వాళ్లు చేసిన ఆదిపురుష్ ని పక్కన పెట్టి మళ్లీ ప్రభాస్ తో ఒక యాక్షన్ సినిమాలో కృతి సనన్ ని హీరోయిన్ గా ఫిక్స్ చేస్తే బాగుంటుందని ఆడియన్స్ అంటున్నారు.

# సల్మాన్, అక్షయ్‌లని వెనక్కి నెట్టిన దళపతి!



పదేళ్ల క్రితం ఓ హీరో వంద కోట్ల క్లబ్‌లో చేరడం అంటే మామూలు విషయం కాదు. ఆ నెంబర్ గురించి ఆలోచించే వారే కాదు. కానీ %-%బాహుబలి%-% తరువాత సినిమాల బిజినెస్‌కు సంబంధించిన గేమ్ మొత్తం మారిపోయింది. బిజినెస్‌ని కొత్త కోణంలో చూడటం మొదలు పెట్టారు. లెక్కలూ మారిపోయాయి. ఇప్పుడు టాప్ స్టార్ల సినిమా హిట్ అంటే రూ.500 కోట్లు లేదా రూ.కోట్లు అనే ట్రెండ్ మొదలైంది.

దీంతో స్టార్ హీరో సినిమా వంద కోట్లు రాబట్టడం అన్నది చాలా సర్వసాధరణగా మారింది. ఇప్పుడు రూ.200 కోట్లు రాబడితేనే గొప్పగా భావిస్తున్నారు. గత పదేళ్లలో %-%బాహుబలి%-%ని మినహాయించి రూ.200 కోట్లు రాబట్టిన సినిమాలు తక్కువే. చాలా వరకు స్టార్లు ఈ మొత్తాన్ని దక్కించుకోవాలని ప్రయత్నించి విఫలమయ్యారు కూడా. కానీ తమిళ స్టార్ హీరో దళపతి విజయ్ మాత్రం ఎనిమిది సార్లు ఈ ఫీట్‌ని సాధించిన హీరోగా నిలిచి ఆశ్చర్యపరిచాడు.బాలీవుడ్ హీరోలు సల్మాన్‌ఖాన్, అక్షయ్ కుమార్‌లకు సాధ్యం కానీ ఫీట్‌ని దక్కించుకుని వారిని రేసులో వెనక్కి నెట్టడం విశేషం. 2017లో విజయ్, అట్లీల కాంబినేషన్‌లో వచ్చిన %-%మెర్సల్%-% మూవీ రూ. 200 కోట్ల మార్కుని దాటి వసూళ్లని రాబట్టింది. అదే తరహాలో సర్కార్, బిగిల్, మాస్టర్, బీస్ట్, వారీసు, లియో చిత్రాలు కూడా 200 కోట్లకు మించి వసూళ్లని దక్కించుకని విజయ్ సత్తా ఏంటో నిరూపించాయి.లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో లోకేష్ సినిమాఇక్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద వరల్డ్ వైడ్‌గా రూ.600 కోట్లకు మించి వసూళ్లని సొంతం చేసుకుంది. ఇక వెంకట్ ప్రభుతో చేసిన %-%ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్%-% రూ.400 కోట్లకు పైనే రాబట్టింది. ప్రస్తుతం విజయ్ నటిస్తున్నభారీ పాన్ ఇండియా మూవీ %-%జన నాయగన్%-%. హెచ్ వినోద్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీతో విజయ్ సినిమాలకు గుడ్‌బై చెప్పబోతున్నాడు. ఈ సినిమా తరువాత రాజకీయాలకే పరిమితం కాబోతున్నాడు.

రాజకీయపార్టీని ఇటీవలే ప్రకటించి వచ్చే తమిళనాడు ఎన్నికల కోసం సిద్ధం అఉవతున్నాడు. దీంతో %-%జన నాయగన్%-%పై సర్వత్రా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పూజా హెగ్డే, శృతిహాసన్, ప్రియమణి, బాబీ డియోల్, %-%ప్రేమలు%-% ఫేమ్ మమితా బైజు, వరలక్ష్మి శరత్‌కుమార్, నరేన్, ప్రకాష్ రాజ్, గౌతమ్ మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీపై ఉన్న క్రేజ్‌తో నాన్ థియేట్రికల్ హక్కులు భారీ మొత్తానికి అమ్ముడు పోయాయి. ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ భాషలకు గానూ అమెజాన్ ప్రైమ్ రూ.121 కోట్లకు దక్కించుకోగా, శాటిలైట్ హక్కుల్ని సన్ టీవీ రూ.68 కోట్లకు సొంతం చేసుకుంది. అంటే థియేట్రికల్ బిజినెస్‌కు ముందే %-%జన నాయగన్%-% రూ189 కోట్లని దక్కించుకోవడం విశేషం.

# ఉమ్మడి కర్నూల్ జిల్లాలో డీఎస్సీ సాధ్యమేనా

## ఇప్పటికే మిగులుగా ఉన్న ఉపాధ్యాయులు -ఉత్తుత్తి డీఎస్సి నేనా?



**కర్నూల్ మే 18( రిపబ్లిక్ న్యూస్) :**

ఉమ్మడి కర్నూలు జిల్లాలోఉపాధ్యాయ పోస్టుల నియామకం సాధ్యమయ్యేనా? అనే సందేహాలు డిఎస్సీ అభ్యర్థులలో నెలకొంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రభుత్వ నిబంధన మేరకు ఇప్పటికే పని చేస్తున్న ఉపాధ్యాయులు మిగులుగా ఉన్నట్టు విద్యాశాఖ అధికారులు లెక్కలుచూపిస్తున్నారు. దీనిని బట్టి ఉపాధ్యాయ పోస్టులు నియామకం ఉత్తుత్తిగానే ఉండవచ్చునని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఇది కేవలం ఎన్నికల హామీని నెరవేరుస్తామని భావన కల్పించే ఉద్దేశంతోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చినట్లు తెలుస్తుంది. వివరాల్లోకెళ్తే గత కొన్ని రోజులుగా విద్యాశాఖ అధికారులు ప్రస్తుత విద్యార్థుల నమోదును ఆధారం చేసుకుని మే 31 వరకు పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల వివరాలను సేకరించారు. ఉపాధ్యాయులు మిగులుగా ఉన్నట్టు అధికారులు లెక్కలు తెరిచారు. ఇలాంటి సమయంలో డీఎస్సీ విషయం అయోమయంగా తయారైందని చెప్పవచ్చు. ప్రభుత్వాధినేతలు,అధికారులు డీఎస్సీకి సంబంధించినటువంటి ఇదివరకే నోటిఫికేషన్ విడుదల చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 1800 పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు అవసరమైనట్టు ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్లు ప్రకటించారు.అయితే అందుకు భిన్నంగా పాఠశాల స్థాయిలో పరిశీలిస్తే ఆయా సబ్జెక్టులలో ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు అవసరం కంటే అధిక మొత్తంలో ఉన్నట్లు లెక్కలు తేలాయి. పాఠశాల సహాయకులు ఆంగ్లము 191, గణితం 157, తెలుగు 106, సోషియల్ 90, బయాలజికల్ సైన్స్ 80, హిందీ 15,ఫిజికల్ సైన్స్ 60, ఎస్జీటీ తెలుగు 533 పోస్టులు మిగులుగా ఉన్నట్టు లెక్కలు తేలాయి. ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీ సాధ్యమేనా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఎంతోకాలంగా అభ్యర్థులు డిఎస్సి కోసం ఎదురుచూశారు. ఎన్ డి ఏ ప్రభుత్వం వస్తూనే మొదటి సంతకం డీఎస్సీ పైనే అని ప్రకటించి ఆమేరకు గత నెలలో డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేశారు. దీంతో డిఎస్సీ అభ్యర్థులలో ఆశలు చిగురించాయి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో అభ్యర్థులు కుటుంబాలను వదిలి కోచింగ్ సెంటర్లలో చేరి వేల రూపాయల ఖర్చులు పెడుతూ రాత్రి అనకా పగలనక కష్టపడుతూ ప్రిపేర్ అవుతున్నారు. అయితే విద్యాశాఖ అధికారులు తేల్చిన లెక్కల ప్రకారం ఉపాధ్యాయ పోస్టులు ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 1232 పోస్టులు అధికంగా ఉన్నట్టు తేల్చారు. ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీకి పోస్టులను ఎక్కడ నుండి తెస్తారని ఆలోచనలో పడ్డారు. తాము తమ కష్టానికి ఫలితం వస్తుందా లేదా అన్న ఆందోళనలో అభ్యర్థులలో నెలకొంది. ఉపాధ్యాయ అభ్యర్థులు కు నిరాశ మిగిలేనా? అనే భావన నెలకొని ఉంది. ప్రభుత్వము ఇప్పటికిప్పుడే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తుందా లేదా అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. మళ్లీ వాయిదా వేస్తుందా అన్న ఆలోచనలు కలుగుతున్నాయి. అదే జరిగితే అభ్యర్థుల యొక్క నిరాశకు అంతే లేకుండా పోతుంది. ఉపాధ్యాయ అభ్యర్థులు నిరాశకు గురికాకుండా ప్రకటించిన మేరకు ప్రకటించిన షెడ్యూల్ మేరకు ఉపాధ్యాయుల నియామకం జరగాలని ఆశిద్దాం.

### ప్రమోషన్లు ఉండటంతో భారీగా పోస్టులు ఉన్నాయి

**-డి ఈ ఓ శామ్యూల్ పాల్**



విద్యాశాఖలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ప్రమోషన్లు భారీ సంఖ్యలో ఉన్నాయి .దీనివలన వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ అవుతుండడంతో ఈ నోటిఫికేషన్ లో ఈ పోస్టులను భర్తీ చేస్తున్నాము .డి ఎస్ సి కి సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఎటువంటి భయాందోళనలు చెందవలసిన అవసరం లేదు. కచ్చితంగా డీఎస్సీలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులు ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉపాధ్యాయులుగా పనిచేస్తారు .పుకార్లను నమ్మవద్దు

# చట్ట వ్యతిరేక కార్యకలాపాల కు దూరంగా ఉండండి





నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 18)**

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం

**రానున్న రోజుల్లో ఎన్నికలు వచ్చినా పార్టీ విజయానికి కృషి చేయాలి.**

**- ఎం.పి బస్తిపాటి నాగరాజు**





**కర్నూలు ప్రతినిధి మే 18 (రిపబ్లిక్ న్యూస్)**

కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు తెలిపారు.. కర్నూలు నగరంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ హాల్ లో నిర్వహించిన కోడుమూరు నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరి తో కలిసి ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తల కృషితో నే కూటమి ప్రభుత్వం భారీ మెజారిటీతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు.. కార్యకర్తల రుణం తీర్చుకోలేనిదని, పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందన్నారు... రానున్న రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చిన అందరూ కలసి కట్టుగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించిన ఎం.పి కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కే.డి.సి.సి.బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు ప్రతినిధి మే 18(రిపబ్లిక్ న్యూస్)**



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలు ఉంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు **https://Meekosam.ap.gov.in** నందు చూడవచ్చని పేర్కొన్నారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# కళారాధన నూతన కార్యవర్గ ఎన్నిక

- అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవి కృష్ణ
- సంవత్సరం పాటు కళారాధన రజతోత్సవ వేడుకలు







**నంద్యాల మే 18 (రిపబ్లిక్ న్యూస్) :**

ఆదివారం మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో నిర్వహించిన కళారాధన వార్షిక సర్వసభ్య సమావేశంలో రామన్న రెండు సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కళారాధన స్థాపించి 25 సంవత్సరాలైన సందర్భంగా రజతోత్సవ వేడుకలను ఏడాది పొడవునా రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ముందుగా గత 25 సంవత్సరాల కాలంలో కళారాధన కు కళా రంగానికి సేవలు అందించి దివంగతులైన 30 మంది కళాకారుల కళా సేవలను గుర్తుచేసుకొని ఘనంగా నివాళులర్పించారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ నంద్యాలలో కళలను,కళాకారులను ప్రోత్సహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సృజనాత్మక శక్తులు వెలికి తీయాలనే సదాశయంతో 2000 సంవత్సరంలో 300 మంది కళాకారులతో కళారాధన స్థాపించామని,25 సంవత్సరాల సుదీర్ఘకాలం కార్యక్రమాలను నిరంతరం క్రమం తప్పకుండా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ కళారాధన నిర్వహించిన కార్యక్రమాలను వివరించగా, సభ్యులు వాటిపై సమీక్ష నిర్వహించారు. రజతోత్సవ కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే కళాసాధన వేసవి శిక్షణ శిబిరాలు, ఆగస్టులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలని పురస్కరించుకుని నిర్వహించే మాతృభూమికి కళార్చన కార్యక్రమాలతో పాటు రాష్ట్రస్థాయి లో నాటకోత్సవాలు, చిత్రలేఖన పోటీలు,చిత్ర కళా ప్రదర్శనలు, సంగీత, నృత్య ఉత్సవాలు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కు చెందిన జానపద కళా రూపాల ప్రదర్శనలు, కవి సమ్మేళనం, అష్టావధానం, భువన విజయం వంటి సాహితీ కార్యక్రమాలతో పాటు సాహితీ సదస్సులు, కార్య శాలలు నిర్వహించాలని సర్వసభ్య సమావేశంలో చర్చించి వార్షిక ప్రణాళిక రూపొందించారు.

ఈ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ కళారాధన నంద్యాలలో సాంస్కృతిక కార్యక్రమాలకు చిరునామాగా నిలిచి కళా రంగ అభివృద్ధికి చేసిన సేవలు విశిష్టమైనవన్నారు. నంద్యాల కళావైభవాన్ని రాష్ట్ర, దేశ వ్యాప్తంగా తీసుకువెళ్లారని ప్రశంసించారు.

**కళారాధన నూతన కార్యవర్గం:**

డాక్టర్ మధుసూదన్ రావు అధ్యక్షులుగా, డాక్టర్ రవి కృష్ణ ప్రధాన కార్యదర్శిగా, గౌరవ సలహాదారుగా వెదుర్ల రామచంద్రరావు, కార్య నిర్వాహక కార్యదర్శులుగా ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, రవి ప్రకాష్, అన్నెం శ్రీనివాసరెడ్డి, పత్తి రంగనాథ్, ఉపాధ్యక్షులుగా ఏవిఆర్ ప్రసాద్, బి శ్రీకాంత్, కసెట్టి చంద్రశేఖర్, షావలి రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా డిసీపీ శర్మ, అవ్వారు శేష ఫణి, సోమేశుల నాగరాజు,నాగలింగేశ్వర రెడ్డి,సలహా మండలి సభ్యులుగా కందుకూరి శ్రీరామ్మూర్తి, చిత్తలూరి రాంప్రసాద్, పసుపులేటి జనార్ధన్,దేవరశెట్టి శ్రీనివాసులు,వి.వి.శివరామిరెడ్డి, చింతలపల్లి కోటేష్, లాలి స్వామి,పోసిన సుబ్బారావు.వివిధ విభాగాలకు కార్యదర్శులు, సహాయ కార్యదర్శులను ఎన్నుకున్నారు.సాంఘిక నాటక విభాగానికి సుధాకర్, అన్వర్ భాష, పౌరాణిక పద్య నాటకానికి సుబ్బ రత్న కుమార్, రామబ్రహ్మం, శాస్త్రీయ నృత్యానికి లలితా సరస్వతి, ప్రజ్వల, శాస్త్రీయ సంగీత విభాగానికి కళ్యాణి, అపర్ణ, సాహిత్యానికి నీలం వెంకటేశ్వర్లు, నరేంద్ర మరియు వెంకటేశ్వర్లు, చిత్రలేఖన విభాగానికి సీతా రామ్, సుదర్శన్, హస్తకళల విభాగానికి గణేష్, సుహాసిని, ఆధునిక నృత్యానికి రజాక్, సతీష్, లలిత సంగీత విభాగానికి శివకుమార్, నాగేంద్ర, సామాజిక సేవ విభాగానికి రవీంద్ర, సందీప్, జానపద కళ విభాగానికి శంభు ప్రసాద్, రామసుబ్బయ్య మరియు సత్యనారాయణ, మహిళా విభాగానికి శారదాబాయి, సరోజ బాయి, పత్రికా ప్రజా సంబంధాల విభాగానికి ఎం.పీ.వి. రమణయ్య, నాగప్రసాద్, ప్రచార విభాగానికి చంద్రమోహన్,చంద్రమౌళీశ్వర రెడ్డి, సాంకేతిక విభాగానికి వాసు కుట్టి, మజీద్, యువజన విభాగానికి రాజశేఖర్,బాలకృష్ణ, కార్యాలయ కార్యదర్శిగా ఆలా మధు, కార్యవర్గ సభ్యులుగా వింజమూరు కృష్ణమూర్తి, ఆంద్రూస్, భాస్కర్ రెడ్డి, కొప్పుల ప్రసాద్ వీరయ్య, మహబూబ్ బాషా ,నీలకంఠమాచారి , కూరాకు జనార్ధన్ లు ఎన్నికయ్యారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188,
9985876888

ప్రకటన

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com